ప్రజాశక్తి
గురువారం 16 అక్టోబర్ 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





చేతుల పరిశుభ్రత ముఖ్యం



ప్రజాశక్తి-నెల్లూరు రూరల్: నేడు ఆధునిక జీవన విధానంలో చేతులు పట్ల అవగాహనలేక చాలామంది రోగగ్రస్తులవుతున్నారని నారాయణ హాస్పిటల్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ఎం. దొరసానమ్మ అన్నారు. నెల్లూరు, పొగతోటలోని నారాయణ స్పెషాలిటీ హాస్పిటల్ సమావేశ మందిరంలో నారాయణ హాస్పిటల్ (గ్రూప్) ఎజిఎం చొక్కర భాస్కర్ రెడ్డి సహకారంతో బుధవారం, కమ్యూనిటీ పారామెడికల్ ప్రైమరీ హెల్త్ కేర్ (ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో నెల్లూరు సిటీ సభ్యులకు గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే (చేతుల పరిశుభ్రత దినోత్సవం) సందర్భంగా అవగాహన కల్పించారు. ముఖ్యఅతిథిగా పాల్గొని ఆమె మాట్లాడారు. పి.ఎం.పి నాయకులు డాక్టర్ ఎం. దొరసానమ్మను శాలువాతో ఘనంగా సన్మానించారు. జిల్లా పి.ఎం.పి నాయకులు కాజవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, నరసాపురం ప్రసాద్, ఉప్పలపాటి రామదాసు ఉన్నారు.

విభజన హామీలు విస్మరించిన

ప్రధాని నరేంద్రమోడీ 'గో బ్యాక్'

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి-నెల్లూరు

విభజన హామీలు, ప్రత్యేక హోదా, రాజధాని నిర్మాణానికి నిధులు విడుదలకు సంబంధించిన హామీలను విస్మరించి, జిఎస్‌టి తగ్గించామంటూ ప్రచారం చేసుకొనేందుకు రాష్ట్ర పర్యటనలో భాగంగా కర్నూలుకు దేశ ప్రధాని నరేంద్రమోడీ రావడాన్ని సిపిఎం జిల్లా కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ధ్వజమెత్తారు. బుధవారం నగరంలోని డాక్టరు రామచంద్రారెడ్డి భవన్‌లో సిపిఎం జిల్లా కమిటీ విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిఎస్‌టి పేరుతో 10 ఏళ్ల పాటు ప్రజలను దోచుకున్న కేంద్ర ప్రభుత్వం నేడు జిఎస్‌టిని తగ్గించామంటూ ప్రజలకు చెప్పేందుకు కర్నూలుకు రావడం హాస్యంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం జిఎస్‌టి తగ్గించామంటూ ఆర్భాటంగా ప్రచారం చేస్తుందని, అయితే ఈ తగ్గింపు కేవలం సంపన్న వర్గాలకు మాత్రమే లాభం చేకూరే విధంగా ఉందన్నారు. సామాన్య, మధ్య ప్రజలకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల పెద్దాగా ఒరిగిందేమీ లేదన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు తగ్గిన దాఖలాలు లేవన్నారు. కేవలం ప్రజలను మభ్యపెట్టేందుకు కేంద్రం ఈ ప్రకటనలు చేస్తుందన్నారు. అటువంటి ప్రకటనలు కూటమి ప్రభుత్వంలోని భాగస్వాములైన జనసేన, టిడిపి ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రాజకీయ పార్టీలు ప్రజలకు వాస్తవ పరిస్థితులను తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని, ఆ సమస్యల్లో ప్రధానమైనది 'విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రయివేటీకరణ' అన్నారు. కేంద్ర ప్రభుత్వ చర్యలను కూటమి ప్రభుత్వం సమర్థిస్తుందన్నారు. గతంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం సైతం ఆదే బాటలో పయనించిందని గుర్తు చేశారు. పోలవరం ప్రాజెక్టు ప్రాంతానికి చెందిన నిర్వాశితుల సమస్యలకు నేటికి కేంద్ర ప్రభుత్వం పరిష్కారం చూపలేదన్నారు. ఈ సమస్యకు సంబంధించి కేంద్రం నిధులు విడుదల చేయడం, నిర్వాశితులకు ప్రకటించిన ప్యాకేజీని నేటి వరకు అందజేయలేదన్నారు. రాజధాని అమరావతి నిర్మాణానికి నిధులు కేటాయించకుండా రుణం రూపంలో అందజేయడం దారుణమన్నారు. రాష్ట్రానికి నష్టం చేకూరే విధంగా కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలున్నాయన్నారు. నరేంద్రమోడీ ఏపి పర్యటన చేసేందుకు అర్హత లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.అజయ్‌కుమార్ అన్నారు. రాష్ట్ర విభజన నాటి నుంచి నేటి వరకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన, చేసిన హామీలు ఏ ఒక్కటి కూడా అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారీగా సుంకాలు విధిస్తూ మిగిలిన దేశాల ప్రభుత్వాలు తీవ్రంగా వ్యతిరేకిస్తే, అభ్యంతరాలు చెబుతుంటే దాదాపుగా 50 శాతానికి పైగా సుంకాలు విధిస్తుంటే మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ కనీసం నోరు మెదపకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

రోడ్డు మార్జిన్ వ్యాపారులను ఆదుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు : రూరల్ నియోజకవర్గం పరిధిలోని 30, 31వ డివిజన్లో సిపిఎం శాఖల ఆధ్వర్యంలో రోడ్డు మార్గం వ్యాపారస్తులకు ప్రత్యామ్నాయం చూపాలని కొంత సమయం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించి అనంతరం మేనేజర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా 30 ,31వ డివిజన్ శాఖ కార్యదర్శులు బి నాగేశ్వర్ రెడ్డి కండే కోటేశ్వరరావు మాట్లాడారు. సిపిఎం రూరల్ కార్యదర్శి కొండ ప్రసాద్ రూరల్ కమిటీ సభ్యులు మాలకొండయ్య , సిఐటియు రూరల్ అధ్యక్షులు ఎం సుధాకర్ రోడ్డు మార్జిన్ వ్యాపారస్తుల సంక్షేమ సంఘం నాయకులు నరసింహా రెడ్డి సిపిఎం శాఖ సభ్యులు హమీదు, సుబ్రహ్మణ్యం, కష్ణమూర్తి ఉన్నారు.

సిపిఆర్‌పై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు : దేశ వ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేది నుంచి 17వ తేది వరకు 'సిపిఆర్' పై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నగరంలోని ఏసిఎస్‌ఆర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో వైద్య విద్యార్థులకు, నర్సింగ్ విద్యార్థులకు, పారా మెడికల్ సిబ్బందికి సిపిఆర్ పై అవగాహన కల్పించారు. ముఖ్య అతిధులుగా అనస్థీషియా విభాగం హెచ్ఓడి డాక్టరు ఎం.శ్రీనివాసరావు, జిజిహెచ్ సూపరింటిండెంట్ డాక్టరు కొండేటి మాధవి, ప్రిన్సిపాల్ డాక్టరు రాజేశ్వరి, డిప్యూటీ కలెక్టర్ మహేశ్వర్‌రెడ్డిలు హాజరైయ్యారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం

మృతులది ఒకే కుటుంబం



రోడ్డుపై పడి ఉన్న మృతదేహాలు

ప్రజాశక్తి-కలిగిరి

రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు దుర్మరణం చెందారు. ఈసంఘటన కలిగిరి - కొండాపురం రోడ్డు మార్గం లో కుడుములదిన్నెపాడు గ్రామ సమీపంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు..హైదరాబాద్ లో బేల్దారి పని చేసుకుంటూ రెండు రోజుల కిందట బంధువుల వివాహ నిమిత్తం సొంత గ్రామమైన తూర్పు దూబగుంటకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో బైక్‌పై నెల్లూరు వెళుతున్నారు. బోర్ వెల్స్ బండి మోటార్ బైక్‌ను ఢీకొంది. దీంతో ముగ్గురు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. చలమయ్య బాబు(34) భార్య మమత (30)కుమార్తె విభ (10) మృతిచెందారు. మరో చిన్నారి మేఘనకు తీవ్ర గాయాలయ్యాయి. ఆ చిన్నారిని వింజమూరు ప్రజా వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చంద్రబాబుది డైవర్షన్ రాజకీయాలు : కాకాణి



మాట్లాడుతున్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్ : ఇటీవల నకిలీ మద్యం తయారు చేస్తూ పట్టుబడ్డ టిడిపి నాయకులను కాపాడుకునేందుకు సిఎం చంద్రబాబునాయుడు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం డైకస్ రోడ్డులోని వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. డైవర్షన్ పాలిటిక్స్ చేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. నకిలీ మద్యం తయారు చేస్తున్న ఎక్సైజ్ అధికారులు దాడులలో తన సొంత పార్టీ నాయకులు రెడ్ హ్యాండెడ్ గా దొరకడంతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్ట దిగజారిపోయిందని ఈ విషయం గురించి రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రజలు చర్చించుకుంటున్నారని గ్రహించిన చంద్రబాబు ప్రజల దష్టిని మళ్లించేందుకు జనార్ధన్ రావు అనే వ్యక్తిని తెరపైకి తీసుకొచ్చారన్నారు. మాజీ మంత్రి జోగి రమేష్ ఆధ్వర్యంలో నకిలీ మద్యాన్ని తయారు చేస్తున్నారని జనార్ధన్ రావు చేత బలవంతపు స్టేట్మెంట్ ఇప్పించి ఆ మరకను తమ పార్టీపై రుద్దాలని చంద్రబాబు చూస్తున్నాడన్నారు. పట్టుబడ్డ జయ చంద్రారెడ్డిని వెంటనే అరెస్టు చేసి విచారించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ వ్యవహారంపై కూటమి ప్రభుత్వం సిబిఐ చేత నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయించి అసలు దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రగాగ్రహానికి గురికాక తప్పదన్నారు.

'జిఎస్‌టి 2.0'పై అవగాహన



ప్రజాశక్తి -సైదాపురం : సైదాపురం మండల కేంద్రంలోని వెంకటగిరి ఎంఎల్ఎ కురుగొండ్ల రామకృష్ణ మండలంలోని కూటమి నాయకులు మండల ప్రజలతో కలిసి మంగళవారం జిఎస్‌టి తగ్గింపుపై ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో జిఎస్టి 2.0 పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఎంఎల్ఎ మాట్లాడారు. మాట్లాడుతూ పేద, మధ్య తరగతి కుటుంబాలపై భారం తగ్గించేందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిఎస్‌టి 2.0తో తగ్గింపు చర్యలు చేపట్టారన్నారు. అనంతరం మండల ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు సైదాపురం పాత గవర్నమెంట్ హాస్పిటల్ విని యోగంలో లేనందున బాబు జగజ్జీవన్ రావు భవనంగా కేటాయించాలని ఎంఎల్ఎకు వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ ఎస్ ఎస్ ఆర్ నాయుడు, జెడ్‌పిటిసి చిత్తలూరు పొలయ్య, సొసైటీ అధ్యక్షులు అమ్మినేని సుబ్రమణ్యంనాయుడు, దిలీప్ చౌదరి, సురేంద్ర,సుబ్రహ్మణ్యం రాజు, చాంద్ భాషా, సరసమ్మ ఉన్నారు.

రక్తదానం మిన్న

ప్రజాశక్తి- కందుకూరు : రత్తమ్మ అనే మహిళకు ఒంగోలు సంఘమిత్ర హాస్పిటల్లో అత్యవసర సర్జరీ నిమిత్తం బి ప్లస్ (పాజిటివ్) రక్తం 2 యూనిట్లు అవసరమైంది.ఆ గ్రూప్ రక్తం దొరకక ఇబ్బంది పడుతున్న విషయాన్ని ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ ఇంచార్జ్ అయుబ్ ఖాన్ పఠాన్‌కి తెలియ పరిచారు. వెంటనే స్పందించి ఫౌండేషన్ సెక్రెటరీ షంషేర్ రక్తదానం చెయ్యటానికి వెంటనే ముందుకొచ్చి బుధవారం ఒంగోలు హాస్పిటల్ కి వెళ్లి రక్తదానం చేసి తమ సామాజిక బాధ్యతని చాటుకొని ప్రాణదాతగా నిలిచి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారు.రక్తదానం చేసిన షంషేర్ ని ఆమె కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.రక్తదానం చేసిన వాళ్లు మరింత ఆరోగ్యంగా ఉంటారని ఫౌండేషన్ సెక్రటరీ ఫౌండర్ షంషిర్ తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తం..



ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని కృష్ణపట్నం సిఐ రవి నాయక్ విద్యార్థులను హెచ్చరించారు. తోటపల్లి గూడూరు జూనియర్ కళాశాలలో బుధవారం విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఎస్ఐ వీరేంద్రబాబు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో సీఐ రవి నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో సై బర్ నేరాలు పెరిగి పోయాయన్నారు. వీటిపై ప్రజలు అప్ర మత్తంగా ఉండాలన్నారు. బాణాసంచా నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్ప వని కష్ణపట్నం సీఐ రవి నాయక్ మీడియా సమావేశం లో హెచ్చరించారు.

పోషకాహారంపై అవగాహన



ప్రజాశక్తి - గుడ్లూరు రూరల్ మొగళ్లూరు పంచాయతీలోని మొగళ్లూరులోలోని అంగన్‌వాడీ సెంటర్‌లో ఉలవపాడు ప్రాజెక్ట్, సిడిపిఒ మాధవి లత ఆదేశాల మేరకు పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా సూపర్‌వైజర్ కామేశ్వరి మాట్లాడుతూ మూడేళ్ళ నిండిన పిల్లలను అంగన్‌వాడీ స్కూల్లో చేర్చాలని తల్లులకు వివరించారు. అనంతరం చిన్నపిల్లలకు .శిశువులకు పౌష్టికాహారమైన ఆహార పదార్థాలను అందించాలన్నారు .అంగన్‌వాడీ కార్యకర్తలు జి భారతి. ఎల్ సంధ్యారాణి ఉన్నారు.

చేపల మార్కెట్లో పరిశీలన

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ 6వ డివిజన్ శెట్టిగుంట రోడ్డు ప్రాంతంలోని చేపల మార్కెట్‌ను సందర్శించారు. చేపల మార్కెట్ ప్రాంగణంలో వసతులను పరిశీలించి వినియోగదారులకు పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం, శానిటేషన్ విభాగం అధికారులు ఉన్నారు.

వ్యాపారులకు సూచనలు

ప్రజాశక్తి -నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ 6వ డివిజన్ శెట్టిగుంట రోడ్డు నుంచి రైల్వే స్టేషన్ రోడ్డు మార్గంలో పర్యటించారు. రైల్వే స్టేషన్ ఎదురుగా రోడ్డును ఆక్రమించి ఏర్పాటుచేసిన నర్సరీ నిర్వాహకులతో కమిషనర్ మాట్లాడి రోడ్డు మార్జిన్ పరిధిలోపలే మొక్కలను ఉంచుకోవాలని హెచ్చరించారు.

అదాని కృష్ణపట్నం పోర్టుకు అవార్డు



ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : అదాని కృష్ణపట్నం పోర్టు లిమిటెడ్ (ఎకెపిఎల్)కు రైజింగ్ స్టార్ ఆర్గనైజే షన్ అవార్డును దక్కింది. క్వాలిటీ సర్కిల్ ఫోరం ఆఫ్ ఇండియా (క్యూసిఎఫ్ఐ) తిరుపతిలో క్వాలిటీ కాన్సెప్ట్స్-2025 పై బుధవారం 11వ వార్షిక సదస్సును నిర్వహించింది. నాణ్యత శ్రేష్ఠత పట్ల నిబద్ధత కోసం అదానీ కష్ణపట్నం పోర్టుకు రైజింగ్ స్టార్ ఆర్గనైజేషన్ అవార్డును ప్రదానం చేసింది. ఆత్మ నిర్భర్ వికాస్ భారత్ పై నాణ్యమైన భావనలు మరియు వినూత్న పరి ష్కారాలను సమర్పించిన ఎకెపిఎల్ కు చెందిన మొత్తం ఎనిమిది జట్లు బంగారు అవార్డులను గెలుచుకు న్నాయి. ఈ సంవత్సరం క్యూసిఎ ఫ్ఐ తిరుపతి చాప్టర్ కన్వెన్షన్లో భా రతదేశం అంతటా 85 సంస్థలకు చెందిన దాదాపు 300 జట్లు పాల్గొ న్నాయి. దీనికి అదనంగా, అదానీ కృష్ణపట్నం పోర్టుకు చెందిన హెల్త్ సేఫ్టీ అండ్ ఎన్విరాన్మెంట్ (హెచ్ఎ స్ఈ) మరియు ఇంజనీరింగ్ సర్వీ సెస్ (ఈఎస్) విభాగానికి చెందిన ముగ్గురు ఉద్యోగులు నాణ్యమైన ఉద్యమానికి చేసిన కషికిగాను వ్య క్తిగత అవార్డులను అందుకున్నారు. కౌశల్ కుమార్ సింగ్ కు అత్యుత్తమ నాయకత్వం మరియు నాణ్యత ప ట్ల నిబద్ధత కోసం "ఛాంపియన్ ఆఫ్ ఎక్సలెన్స్" అవార్డు లభించింది. మి స్టర్ "ఐ" నాణ్యత నిర్వహణలో అ సాధారణమైన నైపుణ్యానికి గాను మధుసూధన రావుకు "స్కిల్ ఛాం పియన్" గా అవార్డు లభించింది. ఈ సందర్భంగా అదానీ కృష్ణపట్నం పోర్టు లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సిఇఒ) జగదీష్ పటేల్ మాట్లా డుతూ, భద్రత మరియు ఉత్పాదక తకు అత్యంత నిబద్ధతతో నాణ్యత తో నడిచే కార్యాచరణ వ్యవస్థలను రూపొందించడంలో సంస్థ యొక్క అంకితభావాన్ని ఈ గుర్తింపు ప్రతిబింబిస్తుందన్నారు.

సువర్ణ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ పదోన్నతి పొందిన గుండాబత్తిన సువర్ణ సేవలు అభినందనీయమని డిప్యూటీ డైరెక్టర్ పి వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. నగరంలోని డిపిఆర్‌వో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ జి.సువర్ణ సూపరింటెండెంట్‌గా పదోన్నతి పొంది ఒంగోలులోని సమాచారశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకుల వారి కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈ మేరకు బుధవారం నెల్లూరులోని కార్యాలయంలో ఆత్మీయ అభినందన సభ ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.

మార్కెట్లో తనిఖీలు

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో తూనికలు కొలతలు శాఖ అధికారులు ఈరోజు చేపల వ్యాపారులు, కూరగాయల మార్కెట్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మైపాడు గేట్ సెంటర్, నెల్లూరు ఏ.సి. కూరగాయల మార్కెట్, కోనేరూ కూరగాయల మార్కెట్ చికెన్ షాపులలో జరిగిన తనిఖీలలో నిబంధనలను ఉల్లంఘించిన వారిపై ఐదు కేసులు నమోదు చేశారు.

మానవత్వానికి నిదర్శనం 'మల్లికార్జున'

కిమ్స్ వైద్యశాలలో అవయవదానం



ప్రజాశక్తి-నెల్లూరు : మరణానంతరం మట్టిలో కలిసిపోయినప్పటికీ కుటుంబ సభ్యుల అంగీకారంతో తన అవయావాలు దానం చేసి పలువురికి జీవనం ప్రసాదించి మానవాళిలో మల్లికార్జున జీవించి ఉన్నాడు. బుధవారం కిమ్స్ వైద్యశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వైద్యశాల చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టరు ఎస్ .సతీష్‌కుమార్ అవయవదానానికి సంబంధించిన వివరాలు మీడియాకు వెల్లడించారు. ఇందుకూరు పేట గ్రామానికి చెందిన మాచవరం మల్లికార్జున బ్రెయిన్ స్ట్రోక్‌కు గురికావడం వల్ల తీవ్రమైన అనారోగ్యంతో కుటుంబ సభ్యులు వైద్య చికిత్సల నిమిత్తం 13వ తేదిన కిమ్స్ వైద్యశాలకు తరలించారు. కిమ్స్ వైద్యశాల న్యూరో సర్జన్ ఉదయ్‌కిరణ్ వైద్యపరీక్షలు నిర్వహించి రోగికి మెదడు వాపు, మెదడు మధ్య రేఖ ఒక ప్రక్కకు జరిగిఉండటం, అధిక రక్తపోటు తదితర సమస్యలతో మల్లికార్జున బాధపడుతున్నట్లు నిర్ధారించారు. వయస్సు ప్రభావ రీత్యా సర్జరీ చేసినా ప్రయోజనం ఉండదని మల్లికార్జున కుటుంబ సభ్యులకు తెలిపారు. అయినప్పటికీ సర్జరీ చేయాలని రోగి కుటుంబ సభ్యులు వైద్యులను కోరగా డాక్టరు ఉదయ్‌కిరణ్ శస్త్ర చికిత్సలు నిర్వహించారు. వైద్యుల పర్యవేక్షణ సమయంలో మల్లికార్జున బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు ధృవీకరించారు. అవయవదాన ప్రాముఖ్యత గురించి మృతుడి కుటుంబ సభ్యులకు వివరించడంతో వారి అంగీకారంతో సమాచారం జీవన్‌దాన్ సంస్థకు అందజేశారు. జీవన్ దాన్ ప్రోటోకాల్ ప్రకారం అవయవాల కేటాయింపుకు ప్రభుత్వం అనుమతి లభించడంతో మల్లికార్జున కిడ్నిని నగరంలోని ఒక వైద్యశాలకు, మిగిలిన అవయవాలను కర్నూలులోని వైద్యశాలకు కేటాయించారు. మరణించిన తరువాత పలువురి జీవితాలల్లో కొత్త వెలుగు నింపిన మల్లికార్జున మృత దేహానికి కిమ్స్ వైద్యశాల సిబ్బంది బుధవారం ఘనంగా వీడ్కోలు పలికారు.

18న చెకుముకి పరీక్ష

ప్రజాశక్తి-కందుకూరు : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే "చెకుముకి "టాలెంట్ టెస్ట్ పాఠశాల స్థాయి లో ఈనెల 18వ తేదీ శనివారం ఉదయం 10.00 గంటలకు నిర్వహించడం జరుగుతుందని జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు జి.వి. మాల్యాద్రి, జిల్లా కార్యదర్శి టి.వి.వి. కష్ణకుమార్ తెలిపారు.చెకుముకి టాలెంట్ టెస్ట్‌కు సంబంధించిన వాల్‌పోస్టరన్‌ను బుధవారం కందుకూరులో అవిష్కరించారు.వివరాలకు 9440221252 మరియు 9948779034 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

పారిశ్రామికాభివృద్ధి వేగవంతం : కలెక్టర్



ప్రజాశక్తి-కందుకూరు : ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జిల్లాలో ఈ నెల15నుండి నవంబర్ 15 వరకు ఇండస్ట్రీ పార్టనర్‌షిప్ డ్రైవ్ నిర్వహించబడుతోందని కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. బుధవారం కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఇందుకు సంబంధించిన వాల్ పోస్టర్ నుకలెక్టర్ హిమాన్షు శుక్లా ఆవిష్క రించారు. ఆయన మాట్లాడుతూ కార్యక్రమ ప్రధాన లక్ష్యం రాష్ట్రంలో పారిశ్రామిక వద్ధిని వేగవంతం చేయడం, పెట్టుబ డిదారులు, ప్రభుత్వం మధ్య బలమైన భాగస్వామ్యాన్ని ఏర్పరచడమన్నారు. ఈ డ్రైవ్‌లో భాగంగా, ఎపిఐఐసి అధికారులు జిల్లాలో పరిశ్రమల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తున్నారని, స్థానిక పరిశ్రమల అభివద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, కొత్త పెట్టుబడుల ప్రోత్సాహం,యువతకు ఉద్యోగావకాశాల సష్టి ఈ డ్రైవ్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. సబ్ కలెక్టర్ హిమ వంశీ, ఏ పి ఐ సి జోనల్ మేనేజర్ శివకుమార్ రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమ్మెకు మద్దతు

ప్రజాశక్తి-నెల్లూరు : విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు తమ న్యాయమైన సమస్యల సాధన కోసం ఆందోళన చేస్తున్నారు.ఈ క్రమంలో ప్రభుత్వ ప్రతినిధులు కార్మిక వర్గంతో చర్చలు నిర్వహించి ఆందోళన విరమించేందుకు చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో, చర్చలు విఫలం అయితే సమ్మె బాట పడతామని ప్రకటించారు. కాంట్రాక్టు కార్మికులు చేస్తున్న సమ్మె కార్యక్రమానికి జెఎసి సంపూర్ణ మద్దతు ఇస్తుందని, యుఈఈయు రాష్ట్ర అధ్యక్షులు దుగ్గిరాల సూరిబాబు ప్రకటించారు. బుధవారం సిఐటియు కార్యాలయంలో విద్యుత్తు ఉద్యోగులు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యుఈఈయు జిల్లా అధ్యక్ష,కార్యదర్సలు హాజరతయ్య,జకీర్ హుసేన్, కోశాధికారి గిరిబాబు,రాష్ట్ర నాయకులు పెంచల ప్రసాద్,నాగయ్య ,హరినారాయన,దయాకర్ యుఈఈయు జిల్లా అధ్యక్ష,కార్యదర్శి లు గోగుల మహేష్,బొజ్జ సుమన్,రాజ మోహన్ ,ఆరిఫ్,సునీల్, బాస్కర్,సుబ్రమణ్యం, ఆసీఫ్నాగార్జున ఉన్నారు.

అబ్దుల్ కలాంకు ఘన నివాళి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు టిడిపి కార్యాలయంలో ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలతో ఎపిజె అబ్దుల్ కలాం 94వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.తొలుత అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం నాయకులు మాట్లాడారు.పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ అహ్మద్ బాషా, పార్టీ నాయకులు షేక్ రఫీ, షేక్ సలాం, అల్లం వెంకటేశ్వర్లు, బెజవాడ ప్రసాద్, షేక్ మున్నా, షేక్ ఖాదర్ బాషా ఉన్నారు.

'టిఆర్ఆర్'లో.. అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా బుధవారం కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్న కలం విగ్రహానికి ప్రిన్సిపాల్ షేక్ నాగూర్ వలి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

నెల్లూరు: స్థానిక బాలాజీనగర్ ప్రాంతంలోని డాక్టరు రామచంద్రారెడ్డి భవన్‌లోని ఆవాజ్ జిల్లా కార్యాలయంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం 95వ జయంతి కార్యక్రమం నిర్వహి ంచారు. బుధవారం ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ రియాజ్, సయ్యద్ రవూఫ్, షేక్ రియాజ్, నగర కమిటీ సభ్యులు షేక్ రియాజ్, షాహుల్, షేక్ ఫయాజ్, షఫీ ఉన్నారు.



అబ్దుల్ కలాం చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఆవాజ్ నాయకులు

'ప్రకాశం'లో వ్యర్థాలు సేకరణ



ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజిలో కాగితాలు సేకరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో అబ్దుల్ కలాం జయంతి సంద ర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఐటిసి-కాగితం పునర్వినియోగ కార్యక్రమంతో సంయుక్తంగా కాగితం వ్యర్థాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా పాత నోట్‌బుక్స్, వాడిన కాగితాలు, పత్రికలు వంటి కాగితం వ్యర్థాలను సేకరించి పునర్వినియోగానికి పంపించే అవగాహనను విద్యార్థుల్లో కల్పించార.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొని మొత్తం 1500 కిలోల కాగితం వ్యర్థాన్ని సేకరించారు. ఒంగోలు ప్రాంతీయ నిర్వాహకుడు కె. నాగేశ్వరరావు, ఐటీసీ సిబ్బంది, వావ్,ఏజీఎస్,ఐటీసీ, కోయంబత్తూరు ప్రతినిధులు పాల్గొని విద్యార్థులకు కాగితం పునర్వినియోగం ప్రాధాన్యతను వివరించారు. కరస్పాండెంట్ డాక్టర్ కె.విజయ శ్రీనివాస్ మాట్లాడారు. విద్యార్థులు సమాజం పట్ల బాధ్యతతో ముందుకు రావడం చూసి గర్వంగా ఉంది. ఈ తరానికి అబ్దుల్ కలాం విలువలు, ఆలోచనలు మార్గదర్శకం కావాల న్నారు..ప్రిన్సిపాల్ డాక్టర్ చదలవాడ రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొనడం సంతోషకరమన్నారు.ఉప ప్రిన్సిపాల్ వి. హరిబాబు, ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి పి. యేడుకొండలు, ఎగ్జామ్స్ కంట్రోలర్ డాక్టర్ షేక్ దస్తగిరి, విభాగాధిపతులు జి. సురేష్, డాక్టర్ షేక్ సురియా షిహాబ్, డాక్టర్ కె. పవని, విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల యన్.ఎస్.ఎస్ పథకం విభాగం ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు.

రియల్ ఎస్టేట్ వ్యాపారుల వింత పోకడ

ఓకే భూమి ఇద్దరు కొనుగోలు చేసిన వైనం - లబోదిబోమంటున్న పేదలు



వివాదస్పదంగా మారిన భూమి ఇదే

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారుల వింత పోకడల వల్ల ఇళ్ల స్థలాలు కొనుగోలు చేసిన పేద మధ్య తరగతి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఒకరితో భూమి అమ్మకానికి అగ్రిమెంట్ చేసుకుని మరొకరితో అదే భూమిని విక్రయించడానికి అడ్వాన్సులు తీసుకుంటున్న పరిస్థితి కందుకూరు ప్రాంతంలో వెలుగులోకి వచ్చింది. కందుకూరు పట్టణం ఆది ఆంధ్ర కాలనీ సమీపంలో ఒకే భూమికి రెండు అగ్రిమెంట్లు జరగడం వివాదాస్పదంగా మారింది. కొన్నేళ్ల కిందట ఆది ఆంధ్రకాలనీ వద్ద ఉన్న దాదాపు రెండు ఎకరాల భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారి గోనుగుంట వెంకటేశ్వర్లు కొనుగోలు చేయడానికి యజమానితో ఒప్పందం చేసుకొని అడ్వాన్స్ ఇచ్చి అగ్రిమెంటు రాయించుకున్నాడు. యజమానితో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు గోనుగుంట వెంకటేశ్వర్లు భూమిలో ప్లాట్లు వేశారు. దాదాపు రెండు ఎకరాల్లో ఏర్పాటు చేసిన ప్లాట్లను 15 మందికి అమ్మడం కూడా జరిగింది.అడ్వాన్సు ఇచ్చిన డబ్బుతోపాటు ప్లాట్లు కొన్న వారి ఇచ్చిన డబ్బులను కూడా భూమి యజమానికి ఇచ్చానని గోనుగుంట వెంకటేశ్వర్లు చెబుతున్నారు. అయితే హఠాత్తుగా గోనుగుంట వెంకటేశ్వర్లు కొనుగోలు చేసి ప్లాట్లు వేసిన భూమిని మరొకరు తాము కొనుగోలు చేశామని భూమిలోకి రెండు రోజుల క్రితం వచ్చారు. దాంతో వెంకటేశ్వర్లు వద్ద ప్లాట్లు కొనుగోలు చేసిన 15 మంది బుధవారం విలేకరుల దష్టికి సమస్య తెచ్చారు. రెక్కాడితే కానీ డొక్కాడని పేదలమైన తాము కూలీ నాలి చేసుకొని కూడబెట్టిన డబ్బులతో ప్లాట్లు కొనుగోలు చేస్తే ఇప్పుడు భూమి మాదని ఎవరో వస్తే తాము ఏమి చేయాలో అర్థం కావట్లేదని విలేకరుల వద్ద వాపోయారు.డబల్ అగ్రిమెంట్లు జరగటం వల్ల ఈ సమస్య వచ్చింది.ప్లాట్లు అమ్మిన గోనుగుంట వెంకటేశ్వరరావు ఈ విషయం విలేకరులు అడిగితే తన వద్ద ప్లాట్లు కోన్న మాట వాస్తవమని తాను కోర్టులో న్యాయపోరాటానికి దిగుతానని ప్లాట్లు కొన్న వారికి న్యాయం చేస్తానని తెలిపారు.ప్లాట్లు కోన్నవారు ఎమిచేయాలో అర్ధంకాక లబోదిబో అంటున్నారు.

సర్క్యులర్ ప్రకారం వేతనాలు చెల్లించాలి..

ప్రజాశక్తి-ఉదయగిరి: ఆర్టీసీ డిపో అవుట్‌సోర్సింగ్ కాంట్రాక్ట్ వర్కర్ల వేతనాలను సర్క్యులర్ ప్రకారం అందజేయాలని ఆర్టీసీ కాంట్రాక్టర్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.శివరామ్, ఆర్టీసీ మేనేజర్ ఈ రమేష్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక పట్టణంలోని ఆర్టీసీ మేనేజర్ కార్యాలయంలో సిఐటియు నాయకులతో ఆయనను కలిసి అవుట్‌సోర్సింగ్ కార్మికులకు జరుగుతున్న అన్యాయాలను వివరిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చట్టాలు అమలు రాష్ట్ర వ్యాప్త పర్యటనలో భాగంగా స్థానిక డిపోను సందర్శించామని ప్రతి డిపోలో ఆరు నెలలకు ఒకసారి డిపి సర్క్యులర్ ను నోటీస్ బోర్డ్ ద్వారా కార్మికులకు తెలియపరచాలన్నారు. ఆ సర్క్యులర్ ప్రకారం కార్మికులకు వేతనాలు అందజేసే బాధ్యత డిపో మేనేజర్ పై బాధ్యత ఉన్నారు. ఆగస్టు 14న వచ్చిన సర్క్యులర్ ప్రకారం వాల్లా డ్రైవర్లకు సింగిల్ డ్యూటీ 1000 రూపాయలు డబల్ డ్యూటీ 2000 రూపాయలను అందజేయాలని ఉండగా అందుకు విరుద్ధంగా డబల్ డ్యూటీ చేసిన వారికి 1600 రూపాయలు ఇస్తున్నారన్నారు. ఆఫ్ తర్వాత సెలవు పెడితే వాటిని కూడా కటకటి చేస్తున్నారని అది చట్టరీత్యా నేరమన్నారు. ఈ సమస్యలపై డిపో మేనేజర్ వెంటనే స్పందించి సర్క్యులర్ ప్రకారం అన్ని అందేలా చూస్తామని నాయకులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కోడె రమణయ్య,గడ్డం నాగేశ్వరరావు వందిల్లి వెంకటేశ్వర్లు ఎస్సాని తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

రజక కార్పొరేషన్‌కు రూ.1000కోట్లు కేటాయించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: రజక కార్పొరేషన్‌కు కనీసం 1000 కోట్ల రూపాయలు నిధులు కేటాయించి 90 శాతం సబ్సిడీతో రజకులకు రుణాలు ఇవ్వాలని ఎపి రజకవృత్తిదారుల సంఘం డిమాండ్ చేసింది. స్థానిక వెంకట్రావ్ పల్లిలో నవంబర్ 1,2తేదీల్లో జరిగే కార్యక్రమానుద్దేశించి ఎపి రజకవృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి మున్నూరు భాస్కరయ్య ప్రసంగించారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో రజకులకు ఇచ్చిన హామీలు అమలు జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలో ఏర్పడ్డ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం రజక అభివృద్ధి- సంక్షేమ కార్పొరేషన్ ద్వారా బడ్జెట్లో కేటాయించిన నిధులు కనీసం 1000 కోట్ల రూపాయలు రజకుల అభివృద్ధికి ఖర్చు చేయాలని, 90 శాతం సబ్సిడీతో రజక వృత్తిదారులకు 2 లక్షల రూపాయలు రుణాలు ఇవ్వాలని, జీఓ నెంబర్ 26 ప్రకారం రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న దోబీ పోస్టుల భర్తీ చేసి రజక యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రజకవృత్తిదారుల జిల్లా కార్యదర్శి రేకులకుంట అంకయ్య, జిల్లా అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాసులు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఓడూరు వెంకటకృష్ణయ్య, దేవరకొండ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

డొక్కా సీతమ్మ పౌష్టికాహార పథకం ప్రారంభం

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం, కొండ బిట్రగుంట గ్రామంలోని మండల ప్రజా పరిషత్ మోడల్ ప్రాథమిక పాఠశాలలో డొక్కా సీతమ్మ పౌష్టిక ఆహార పథకాన్ని పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ మద్దులూరి ప్రసాదరావు అధ్యక్షతన మండల విద్యాశాఖ అధికారులు పి.నరసింహారావు, ఎం. జయమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్. సుజాత, ఉపాధ్యాయులు వి.వి బ్రహ్మయ్య, విజయలక్ష్మి సీఆర్ పి.రవి, ఆధ్యాపకులు, ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి-మర్రిపాడు: జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మండలంలోని ఎస్‌సి కాలనీ ప్రధానోపాధ్యాయుడు దొంతు రత్నయ్య, మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పొలిరెడ్డి వెంకట రెడ్డి, ఉత్తమ సీఎంఆర్టీ అవార్డు గ్రహీత భాగ్యమ్మ లను సహచర ఉపాధ్యాయులు,గ్రామస్తులు మంచులూరు ఉన్నత పాఠశాలలో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి-1 తిరుపతయ్య మాట్లాడుతూ జిల్లా, మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన ఉపాధ్యాయులను వారి స్వస్థలంలో సత్కరించడం మంచి సంప్రదాయమన్నారు. అవార్డు గ్రహీతలు రెట్టించిన ఉత్సాహంతో పనిచేసి విద్యాభివృద్ధికి మరింతగా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి -2 ధనలక్ష్మి,మంచులూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయభాస్కర్, కదిరినాయుడు పల్లి క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు రవీంద్ర, పాధ్యాయులు, గ్రామస్తులు, బంధుమిత్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సిపిఆర్‌వీక్‌పై అవగాహన

ప్రజాశక్తి-కావలి: కేంద్ర ప్రభుత్వ సారథ్యంలో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా మన రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో అక్టోబర్ 13 నుండి 17 వరకు జరుప బడు సిపిఆర్ వీక్ అవగాహన కార్యక్రమాన్ని కావలి రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో బుధవారం రుద్రకోట, కావలి ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డి. సుందర రాజ, పాలిటెక్నిక్ సిబ్బంది, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఏదైనా ఒక వ్యక్తికి శ్వాస, హృదయ సంబంధమైన ప్రక్రియ ఆగిపోయినప్పుడు సిపిఆర్ చేసి ఏ విధంగా బతికించ వచ్చో ఆ సందర్భంలో పక్కన ఉన్నవారు చేయాల్సిన ప్రథమ చికిత్స గురించి కార్డియో పల్మనరీ రిసస్సియేషన్ ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా కావలి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సేవా దృక్పథాన్ని పెంపొందించుకుని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ సునీల్ కుమార్ ప్రియ చైర్మన్ గా, ఆంగ్ల అధ్యాపకులు టి. కృష్ణయ్య కోఆర్డినేటర్ గా వ్యవహరించేటట్లు కళాశాల జూనియర్ రెడ్ క్రాస్ గ్రూపును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డి.సుందర రాజ, ప్రసన్న కుమార్, కాలయ్య, హరినాథ్, కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదరణకేంద్రానికి నిత్యావసర వస్తువులు

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం మంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణకేంద్రంలోని అనాథలకు లింగసముద్రం మండలం వాస్తవ్యులు జొన్నా లక్ష్మీబాయి జ్ఞాపకార్థం వారి భర్త జొన్నా వెంకట్రావు రూ.20,000 విలువైన బియ్యం నిత్యావసర వస్తువులు వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా జొన్నా వెంకట్రావు మాట్లాడుతూ తన భార్య జొన్నా లక్ష్మీబాయి జ్ఞాపకార్థం అనాథలకు సహాయం చేయడం తన అదృష్టంగా భావిస్తున్నా అన్నారు.

అవసరమైనంత మేర యూరియా అందించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: రాష్ట్ర ప్రభుత్వ రైతులకు అవసరమైనంత మేర యూరియాను ఆయా పంచాయతీల్లో ఉన్న రైతు సేవా కేంద్రాల ద్వారా అందచేయాలని, అలా కాకుండా మండల కేంద్రంలో అందిస్తే వారు ఒక రోజు పనులన్నీ మానుకుని క్యూలో నిలబడి ఇబ్బందులు పడడం అవమానకరమని ఏపి రైతు సంఘం నాయకులు లక్కు ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో యూరియా పంపిణీ కార్డులను కొందరికి అందచేశారని, వారిని తాము పరిశీలించామన్నారు. వరినారు పోసిన తరువాత ఎకరాకు 3 యూరియా బస్తాల చొప్పున ఇచ్చేందుకు కార్డులు రూపొందించారన్నారు. ఈ విధానంలో యూరియాను అందచేసేటప్పుడైతే రైతు సేవా కేంద్రం సిబ్బంది ద్వారా భూ విస్తీర్ణాన్ని లెక్క కట్టించి యూరియాను సరఫరా చేయాలని, మారుమూల పల్లెల రైతులకు ఆత్మకూరులో ఉండే దుకాణాల్లో ఎరువులను అందిస్తే రైతులు ఇబ్బందులు పడతారన్నారు. ఐదు ఎకరాలు ఉన్న రైతు పడ 150రూలకు ఒకసారి వచ్చి మూడు దఫాలుగా యూరియా కట్టలను తీసుకెళ్లడం రవాణా ఖర్చులు పెరిగిపోతాయన్నారు. యూరియా బస్తా సబ్సిడీ పై రూ.266.50కు అందిస్తున్నారని, ప్రైవేట్ దుకాణాల్లో రూ.380కు విక్రయిసత్తున్నట్లుగా రైతులు తమ దృష్టికి తీసుకొచ్చారన్నారు.

ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ను ఉపయోగించాలి

ప్రజాశక్తి-కావలి. : దుకాణాలుమరియుబార్లలో కొనుగోలు చేసిన మద్యం బాటిళ్లు సురక్షితమైనవో లేవో తెలుసుకొనుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా "ఏపీ ఎక్సైజ్ సురక్ష" యాప్ నువినియోగ దారులసౌకర్యార్థంఅందుబాటులోకి తీసుకురావడం జరిగిందని,ఈ యాప్ ద్వారా కల్తీ,అక్రమ మధ్యమును గుర్తించవచ్చు నని కావలి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్ శ్రీనివాసులు తెలిపారు బుధవారంఆయనమాట్లాడుతూ ఈ యాప్ ను ఎవరైనా ప్లే స్టోర్ ద్వారా ఆండ్రాయిడ్ ఫోన్లో "ఏపీ ఎక్సైజ్ సురక్ష" అని టైప్ చేసి,డౌన్లోడ్ చేసుకోవచ్చు అన్నారు ఈ యాప్ ద్వారా కొనుగోలు చేసిన లిక్కర్ బాటిల్ సరి అయినదా? లేదా? అనే వివరములు తెలుసుకోవచ్చును అని తెలిపారు. ఈ యాప్ పనిచేయు విధానం. కొనుగోలు చేసిన మద్యం సీసా మూత పై అతికించిన హెయిల్ స్టిక్కర్ పై క్యూఆర్ కోడ్ కేవలం లిక్కర్ బాటి ల్స్ స్కాన్ చేయుటకు మాత్రమేపనిచేస్తుందన్నారు. బీరు సీసాలు స్కాన్ చేయుట కుదరదని, హెయిల్ అనే స్టిక్కర్ బీర్ బాటిల్ పై అతికించి ఉండకపోవటంతో బీర్ కు ఈ సేవలు అందుబాటులో లేవన్నారు. ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కావలి పట్టణం, కావలి, జలదంకి,బోగోలు మండలాలలో ఉన్న మద్యం దుకాణములు మరియు రెస్టారెంట్ అండ్ బార్లలో మద్యం కొనుగోలు చేయు వినియోగదారులు ఈ "ఏపీ ఎక్సైజ్ సురక్ష" యాప్ ను ఉపయోగిం చుకొని, కల్తీ అక్రమ మద్యం ను గుర్తించాలని సి.ఐ శ్రీనివాసరావు కోరారు.

పేదలను ఆదుకోవడమే లక్ష్యం

బాలు కుటుంబాన్ని దత్తత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలన దక్షిత అపార అనుభవంతో 2047 వికసిప్ భారత్ సాధ్యమని ఆనం లీలా కైవల్యా రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయం సమావేశం మందిరంలో అది కారులు ఎన్డీఏ పార్టీ నేతలు నాయకులు సమక్షంలో మల్లీశ్వరి కుటుంబాన్ని కైవల్యా రెడ్డి దత్తత తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం ఆర్‌డిఒ బి. పావని అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనం కైవల్యా రెడ్డి మాట్లాడుతూముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు యువనేత నారా లోకేష్ స్ఫూర్తితో సిఎం సూచనల మేరకు పి -4 కార్యక్రమంలో తాము కూడా భాగస్వామి కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆత్మకూరు


చెక్కు అందజేస్తున్న లీలా కైవల్యారెడ్డి

నియోజక వర్గంలో ఇటీవల మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి పర్యటనలో ఆత్మకూరు పాలిటెక్నికల్ కళాశాలలో ప్రథమ సం వత్సరం చదువుతున్న బొమ్మిరెడ్డి బాలు ప్రమాదవశాత్తు కుడికాలు కోల్పో యాడు ప్రత్యామ్నాయంగా జైపూర్ కాలు ఏర్పాటు చేయాలని మంత్రిని వేడు కున్నాడు.. నాన్న ఆ బాలుడి యోగక్షేమాలు చూసుకుం టామని నా కుటుంబానికి ధైర్యం నాన్నగారు సూచనల మేరకు ఆ కుటుంబాన్ని తాను దత్తత తీసుకున్నానని తెలిపారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు నియోజకవర్గంలో పేద కుటుంబాలకు అండగా ఉంటాను అన్నారు. కార్యక్రమంలో పేదల సంక్షేమానికి కృషి చేస్తున్న మంత్రి ఆనం ఆనం రామనా రాయణరెడ్డి ని కైవల్యా రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు... దత్తత తీసు కున్న బాలుకి మెస్ ఫీజులకు సంబంధించిన చెక్కును బాలుని కుటుంబానికి కైవల్యా రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి , ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి , మున్సిపల్ చైర్ పర్సన్ గోపారం వెంకటరమణమ్మ , వైస్ చైర్మన్ షేక్ సర్దార్ , రాష్ట్ర మహిళా కార్యదర్శి పులిమి శైలజా రెడ్డి, కౌన్సిలర్లు సూరా భాస్కర్ రెడ్డి, మహబూబ్ బాషా , కొప్పోలు రమాదేవి , పొడమేకల పెంచలయ్య, మాదాల శ్రీనివాసులు నాయుడు , మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ , తహశీల్దార్ పద్మజాకుమారి, తెలుగుదేశం పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

మెరైన్ బయాలజీ కోర్సులపై అవగాహన

ప్రజాశక్తి-కావలి.: జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో ఎస్. ఆర్. శంకరన్ హాల్లో విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం, మెరైన్ బయాలజీ డిపార్ట్మెంట్ సహకారంతో విద్యార్థులకు మెరైన్ బయా లజీ కోర్సులపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జవహర్ భారతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్.డాక్టర్.పి.సుబ్రహ్మణ్యం నాయుడు అధ్యక్షత వహించి, విద్యా ర్థులు ఎప్పటికప్పుడు, కొత్త కొత్త కోర్సులు,ఉపాధి అవకాశాలు తెలుసు కుంటూ ముందుకు పోవాలని సూచించారు. జవహర్ భారతి


మాట్లాడుతున్న ఎస్ఆర్ శంకరన్

స్వయం ఉపాధి కోర్సుల సంచాలకులు డాక్టర్ ఆర్ మల్యాద్రి మాట్లాడుతూ పెరిగిపోతున్న విజ్ఞానాన్ని విద్యార్థి అంది పుచ్చుకొని, అప్డేట్అవుతుం టేనే, అవుట్-డేటెడ్ కాకుం డా ఉంటాడని తెలిపారు. విక్రమసింహపురి విశ్వవిద్యాలయ మెరైన్ బయాలజీ డిపార్ట్మెంట్ శాఖాధిపతి అయిన డాక్టర్.ఎం.. హనుమా రెడ్డి ప్రసంగిస్తూ మెరైన్ బయాలజీ పీజీకోర్సు చదువుకునేటప్పుడు విద్యార్థికి ప్రతినెలా పదివేలరూ పాయల ఉపకార వేతనం లభిస్తుం దన్నారు.కోర్సు పూర్తి చేసిన తర్వాత ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలియజేశారు. విక్రమ సింహపురి విద్యాలయ ప్రిన్సిపల్ ప్రొ. సిహెచ్. విజయ ప్రసంగిస్తూ, మెరైన్ బయాలజీ కోర్సుల పై విద్యార్థులకు సరైన అవగాహన లేక చేరటం లేదని, దాని గురించి పూర్తి స్థాయి అవగాహన కలిగినచో, జీవితంలో స్థిరపడటానికి ఎన్నో ఉపాధి అవకాశాలు ఉన్నాయని తెలియ పరిచారు. మెరైన్ బయాలజీ డిపార్ట్మెంట్ అధ్యాపకులు, స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ అయిన డా.సిహెచ్. వెంకట్రా యలు విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెం టేషన్ ద్వారా మెరైన్ బయా లజీకోర్సుల పూర్వాపరాలను తెలియజేశారు. ఈకార్య క్రమం జవహర్ భారతి జువాలజీ డిపార్ట్మెంట్ శాఖాధిపతి అయిన డాక్టర్ జి రమణారెడ్డి నిర్వహణలో జరిగింది. కార్యక్రమంలో జువాలజీ డిపార్ట్మెంట్ అధ్యాపకులు డాక్టర్ జి. అమరావతి, ఎ. దుశ్యాంక, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

పలుచోట్ల మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి

ప్రజాశక్తి-కావలి

డిబిఎస్‌లో: స్థానిక డిబిఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలచైర్మన్ దామిశెట్టి శ్రీనివాస నాయుడు పేరుపై ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభా అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ బెజవాడ రవికుమార్, శ్రీనివాస నాయుడు డాక్టర్.టివిరావు, దామిశెట్టి సుధీర్ నాయుడు, జి రమేష్ బాబు, అన్ని విభాగాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




మున్సిపల్ పాఠశాలలో: భారత రాష్ట్రపతి డాక్టర్ పద్మశ్రీ ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతి సందర్భంగా తుమ్మలపెంట రోడ్ లోని మున్సిపల్ పాఠశాలలో జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యా ర్థులకు, స్వీట్స్, నోట్ పుస్త కములు, పెన్స్ పంపిణీ చేశారు.కార్యక్రమంలో షేక్. బాష, రత్నమ్మ ప్రసాదరావు, మొఘల్ సలీం బేగ్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రముఖ వైద్యనిపుణులు డాక్టర్ ఎన్. ప్రభాకర్ నాయుడు హాస్పిటల్ కావలిలో స్వచ్ఛంద సమస్థలగౌరవ అధ్యక్షులు షేక్ ఖాదర్ బాషా ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం 94వ జయం తి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్.దిలీప్ కుమార్, మొఘల్ సలీం బేగ్, పి.మాధవి, డి.మధుసూదన్ రావు, ఎం.మాలకొండారెడ్డి, ఘంటసాల రామచంద్రయ్య పాల్గొన్నారు.

కావలి గ్రంథాలయంలో: ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా గ్రంథాలయంలో ఘనమైన వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి గ్రంథాలయ అధికారి శ్రీమతి బొమ్మల కోటేశ్వరి అధ్యక్షత వహించారు.ఆమెమాట్లాడారు. కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు సుప్రజ, అరుణ్ పాల్గొన్నారు.

కోవూరు ఆవాజ్ ఆధ్వర్యంలో

ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని స్థానిక సీతాపోలయ్య భవనంలో ఘనంగా జరిగింది. తొలుత అబ్దుల్ కలాం చిత్రపటానికి ఆవాజ్ నాయకులు ఎస్‌కె బాబు, సుబ్బారావు పూలమాలేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా ఆవాజ్ మండల కార్యదర్శి ఎస్‌కె చాన్‌బాషా మాట్లాడారు. కార్యక్రమంలో బాబు మేస్త్రీ, మాబాషా, హుమ యున్, ఎజ్దానీ, గండవరపు బుజ్జయ్య, పెరుమాళ్ల హరి, నంద్యాల రాజశేఖర్, రామిశెట్టి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.


కోవూరులో

ప్రజాశక్తి-మర్రిపాడు

స్థానిక గ్రంథాలయంలో బుధవారం అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం ఆయన జీవిత విశేషాలను, రాష్ట్రపతిగా, శాస్త్రవేత్తగా ఆయన చేసిన కృషి సేవలను కొనియాడారు.కార్యక్రమంలో స్థానిక నాయకుడు మద్దిపాటి శ్రీనివాసులు నాయుడు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట

అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని బోగోలు మండలం ఇబ్రహీంపేట చిన్న బజారు మండల సిపిఎం ,కార్యాలయం వద్ద ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా షేక్ నూరుద్దీన్ మాట్లాడారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది ఎర్ల వెంకటరమణయ్య, దామ నాగరాజు, మెతుకు ఓం శ్రీ, షేక్ అహ్మద్ బాషా, పఠాన్ షకీల్, పెండ్లి రాజేష్ ,బీద ఆదినారాయణ ,ఏసుపాదం, డబ్బీరు శ్రీధర్ పాల్గొన్నారు.

మా గ్రామాలకు రోడ్డు వేయండి...

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని నల్లపరెడ్డిపల్లి, మురుగళ్ల, కనుపూరుపల్లి గ్రామాలకు వెళ్లే రోడ్లు దుర్భరంగా ఉండి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని, వెంటనే రోడ్లను అభివృద్ధి చేయాలని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. బుధవారం మురుగళ్ల మార్గంలో గ్రామస్తులతో కలసి సిపిఎం నాయకులు గంటా లక్ష్మిపతి, వెంకటేశ్వర్లు, ఏపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లక్కు ప్రసాద్,రాములతో కలసి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా ఈ గ్రామాలకు వెళ్లే ఏడు కిలోమీటర్ల రోడ్డు పూర్తిగా దెబ్బతిందని, పలుమార్లు అధికారులకు విన్నవించినా ఇప్పటి వరకు స్పందన లేదన్నారు. వెంటనే అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణాన్ని చేపట్టకపోతే ఆందోళన మరింత ఉధతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మురగళ్ల గ్రామస్తులు పాల్గొన్నారు.


ధర్నా చేస్తున్న మురగళ్ల గ్రామస్తులు

చేతుల శుభ్రతపై అవగాహన

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: చేతులను శుభ్రం చేసుకోవడం వలన పలు రకాల వ్యాధులనుండి బయటపడవచ్చు అని మున్సిపల్ కమిషనర్ డి బాలకృష్ణ పేర్కొన్నారు.బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణంలో గ్లోబల్ హ్యాండ్ వాష్ డే సందర్భంగా బుధవారం శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు చేతుల శుభ్రతపై మెప్మా సిబ్బంది, ఆశ వర్కర్ల ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కమిషనర్ డి బాలకృష్ణ మాట్లాడుతూ చేతులను శుభ్రపరచుకోవడం ద్వారా డయేరియా, మలేరియా, కలరా, ఊపిరితిత్తుల వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చు అన్నారు. కార్యక్రమంలో మెప్మా ఐబి అంకయ్య, సీవో నర్మదా, ఆర్పీలు, ఏఎన్ఎంలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఆత్మకూరు సిఐ గంగాధర్

నిబంధనలు తప్పక పాటించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు సర్కిల్ పరిధిలో టపాసుల దుకాణాలు నిర్వహించే వారు నిబంధనలను తప్పకుండా పాటించాలని, లేదంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఆత్మకూరు సిఐ గంగాధర్ పేర్కొన్నారు. బుధవారం సిఐ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఎస్‌పి ఆదేశాల మేరకు పట్టణంలోని టపాసుల గౌడౌన్లను రెవెన్యూ, అగ్నిమాపక శాఖ అధికారులతో కలసి పరిశీలించినట్లు తెలిపారు. దుకాణదారులు వారికిచ్చిన అనుమతుల మేరకే అమ్మకాలు నిర్వహించాలని, తయారీదారులు తప్పనిసరిగా సూచనలు పాటిస్తూ ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అనుమతులు పొందిన వారు ముందస్తుగా అమ్మకాలు నిర్వహించ రాదని, సూచించిన తేదిలలో మాత్రమే టపాసులు విక్రయించాలన్నారు. ఆయన వెంట ఎస్ఐలు షేక్ జిలానీ, శ్రీనివాసులరెడ్డిలు ఉన్నారు.


కోవూరులో

ప్రజాశక్తి-కోవూరు : దీపావళి పర్వదినం సందర్భంగా టపాసుల దుకాణాలు ఏర్పాటు చేసుకునే నిర్వాహకులు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వ్యాపారాలు చేసుకోవాలని తహశీల్దార్ సీహెచ్ సుబ్బయ్య అన్నారు. కోవూరులోని తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్ శాఖ, ఫైర్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దుకాణాలు ఏర్పాటు చేసుకునే నిర్వాహకులు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండడమే కాకుండా నిర్దేశించిన స్టాక్ మాత్రమే కలిగి ఉండాలన్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా వ్యాపారాలు నిర్వహిస్తే అటువంటి వారిపై క్రిమినల్ కేసులు తప్పవన్నారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌కో డీఈ మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీహరిరెడ్డి, ఎస్ఐ రంగనాథ్ గౌడ్ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఫైర్ ట్రాన్స్కో. రెవెన్యూ, పంచాయతీ అధికారులున్నారు.

జోరుగా రెగ్యులేటర్‌కు మరమ్మతులు

ప్రజాశక్తి-సంగం: కావలి కాలువ వద్ద ప్రధాన రెగ్యులేటర్ మరమ్మతు పనులు జోరుగా సాగుతున్నాయి. కావలి కాలువ ఏఈ రమణయ్య పర్యవేక్షణలో రెగ్యులేటర్ గేట్లకు శాండ్ బ్లాస్టింగ్ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి.60 లక్షల రూపాయలతో జరుగుతున్న పనులు త్వరితగతిన పూర్తి చేసి రాబోయే కారుకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

ప్రజాశక్తి-కావలి.

:రైతులకు ఎరువుల విక్రయా ల్లో నిబంధనలు పాటించని డీలర్లపై కఠిన చర్యలు తప్ప వని కావలి వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీఏ) సి.హెచ్.నాగరాజు హెచ్చరించారు. బుధవారం కావలి వ్యవసాయ శాఖ కార్యాల యంలో ఏ.డీ.ఏ.నాగరాజు, వ్యవసాయాధికారి (ఏ.వో) లలిత ఎరువుల డీలర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వ్యవసాయ శాఖ ప్రవేశపెట్టిన ప్రత్యేక కార్డులు ఉన్న రైతులకు మాత్రమే ఎరువుల అమ్మ కాలు జరపాలని డీలర్లకు సూచించారు. ప్రతి ఒక్క డీలర్ తప్పనిసరిగా ఈ కార్డులను అనుసరిం చాలన్నారు. కార్డులులేనిచో ఎట్టి పరిస్థితుల్లోనూ అమ్మ కాలు జరపకూడదని స్పష్టం చేశారు. ఒకఎకరాకు మూడు బస్తాల చొప్పున మాత్రమే యూరియా ఉపయోగిం చాలన్నారు. ఈ నిబంధనలు అతిక్రమించినట్లు తేలితే డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. సమావేశంలో డీలర్లు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.



ఆరోగ్యశ్రీ పథకం ఆగిపోవడం బాధాకరం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: పేద, మధ్యతరగతి ప్రజలకు ఆరోగ్య శ్రీ పథకం ద్వారా వైద్య సేవలు ప్రభుత్వం అందించేదని, ప్రస్తుతం ఆ పథకం ఆగిపోవడం బాధాకరమని, ఎఐటి యుసి జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ కిషోర్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నెల్లూరు జిజిహెచ్ హాస్పిటల్ లో రోగులకు వైద్య సేవలు అందించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. తక్షణమే ఆరోగ్యశ్రీ సేవలను అమలులోకి తీసుకురావాలని కోరారు. సమావేశంలో సిపిఐ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్. షానవాజ్, మహిళా సంఘం కో కన్వీనర్ బిట్రగుంట శిరీష పాల్గొన్నారు.

ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి-కోవూరు: ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని నాలుగు మండలాల్లో ఉన్న లైసెన్సుదారులతో బుధవారం కోవూరు ఎక్సైజ్ స్టేషన్లో సిఐ కిషోర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం షాపులు కలిగిన లైసెన్సీలు తమ మొబైల్ ఫోన్లలో ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. అదేవిధంగా లోకేషన్ యాక్సిస్ను ఎనేబుల్ చేసి నపంపల్ అమ్మకాలను కేవలం రీటైలర్ పోర్టల్ స్కానింగ్ మోడ్ ద్వారా మాత్రమే నిర్వహించాలన్నారు. ఈ యాప్ ద్వారా ప్రతి బాటిల్ వివరాలు రికార్డు చేయడమే కాకుండా పారదర్శకత పెరిగి అక్రమ మద్యం రవాణా విక్రయాలను అరికట్టేందుకు వీలవుతుం దన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ ప్రతాప్‌కుమార్, లైసెన్సీదారులు ఉన్నారు.

ఆటోల్లో లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేస్తే చర్యలు

ప్రజాశక్తి-కోవూరు: ఆటోల్లో లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేసి పెద్ద పెద్ద శబ్దాలతో ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేస్తూ వాతావరణ కాలుష్యాన్ని సృష్టించే ఆటోలపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కోవూరు ఎస్ఐ రంగనాథ్ గౌడ్ హెచ్చరించారు. ఈ మేరకు ఆయన కోవూరు ప్రధాన రహదారుల్లో పెద్ద పాటలతో స్పీకర్లతో వెళ్తున్న ఆటోలను గుర్తించి ఆ స్పీకర్లను వెలికి తీసి వాటిని ధ్వంసం చేశారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా ఆటోలు లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేసుకుని ప్రయాణికులను ఇబ్బందికి గురి చేస్తే అటువంటి వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు


మాట్లాడుతున్న జనసేన నాయకులు

ఇరు కుటుంబాలకు పరామర్శ

ప్రజాశక్తి-కావలి.

జనసేన పార్టీ మత్స్యకార విభాగ రాష్ట్ర కార్యదర్శి కోడింగారి శ్రీను, వారి అమ్మకు హార్ట్ ఆపరేషన్ జరిగింది.వారిని జనసైనికుడు గోళ్ళ సురేష్ , బైక్ ఆక్సిడెంట్ జరిగి తలకి తీవ్ర గాయమై ఈ మధ్యే ఆపరేషన్ చేయించుకొని క్షేమంగా ఇంటికి వచ్చిన సందర్భంగా వీరు ఇరువురిని, వారి కుటుంబసభ్యులను జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్, నాయకులు తిరుమలశెట్టి సుధీర్, రుషికేశ్, అగస్టిన్, ఆది తదితర నాయకులతో కలిసి,వారిని పరామర్శించారు.

రైలు ఢీకొని వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి-కోవూరు: మండలం పడుగుపాడు రైల్వే స్టేషన్ పరిధిలోని దక్షిణం వైపు డౌన్ లైన్లో 175 కిలో మీటర్ వద్ద ఓ గుర్తు తెలియని వ్యక్తి రైలు ఢీకొనడంతో మృతిచెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. మృతునికి సం బంధించిన ఓ మోటార్ సైకిల్ రైల్వే యార్డ్ ప్రాంతంలో ఉంది. ఏపీ 26ఏకే 0447 అనే నెంబర్ ప్లేట్ ఉంది. దానిపై నసీరా, అబ్దుల్ అనే పేర్లు రాసి ఉన్నాయి. ఈ మేరకు సమాచారం తెలుసుకున్న కావలి రైల్వే పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఈ-పంటను పూర్తిచేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి: గ్రామాలలో ఈ పంట నమోదు కార్యక్రమాన్ని రెవెన్యూ విఆర్ఒలు వ్యవసాయ అధికారులు భాగస్వామ్యంతో పూర్తిచేయాలని తహశీల్దార్ ఎల్ రామ్మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. గ్రామాలలో రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదురవకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కారం కోరుతూ రెవెన్యూ విఆర్ఓ వ్యవసాయ అధికారులు ఉండడంతో సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం అవుతాయని ఆ దిశగా అధికారులు గ్రామాలలో పర్యటించి ఈ పంట సర్వే ను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విజయభాస్కర్ వీఆర్వోలు వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలు మానుకోవాలి

ప్రజాశక్తి-బిట్రగుంట: ఆర్ ఎస్ ఆర్ ఇంజినీరింగ్ కళాశాలపై చేస్తున్న అసత్య ప్రచారాలను మానుకోవాలని మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతా విద్యార్థుల కోసం బోగోలు మండలం కడనూతల గ్రామంలో ఆర్ఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ కాలేజ్ ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు ఎంతో సహాయ సహకారాలు అందిస్తున్నటువంటి ఆర్ఎస్ఆర్ కళాశాలపై అధికారులు కుట్ర పూరితంగా కాలేజ్ నుంచి వచ్చు డ్రెయినే.జీ వాటర్ కి అడ్డుగా మట్టి తోలడం జరిగింది. కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

కొనుగోలుదారులకు బిల్లులు తప్పనిసరి

ప్రజాశక్తి-జలదంకి: దుకాణదారులు కొనుగోలు దారులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని పొదలకూరు ఏడిఏ శివానాయక్ విత్తనాలు, ఎరువులు పురుగుమందుల నిర్వాహ కులకు సూచించారు. బుధవారం ఆయన మండలం లోని విత్తనాలు ఎరువులు పురుగు మందుల దుకాణాలను తనిఖీ చేశారు. చైతన్య సీడ్స్ విత్తనాల ప్రాసెసింగ్ను తనిఖీ చేసిన ఆయన విత్తనాల నాణ్యతను పరిశీలించారు. నిల్వలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. బాలాజీ ఏజెన్సీస్ లక్ష్మీ గణపతి ల ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ఏడీఏ శివా నాయక్ వెంట మండల వ్యవసాయ అధికారిని ఎం శ్రీవాణి ఉన్నారు.

ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలో ఎస్‌టిలకు ప్రత్యేకంగా నిర్వహించిన ఆధార్ కేంద్రాన్ని సద్విని యోగం చేసుకోవాలని ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్ తెలియజేశారు. అనంతసాగరం బిట్ 2 సచివాల యం లో ఏర్పాటుచేసిన ప్రత్యేక ఆధార్ కేంద్రాన్ని ఆయన సందర్శించి, మండలంలో ఇంకను ఆధార్ కార్డులు లేని ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన వారు ప్రత్యేక ఆధార్ కేంద్రాలలో బర్త్ సర్టిఫికెట్ లేకపోయినప్పటికీ నివాస ధ్రువీకరణను జతపరచి నమోదు చేయించుకోవచ్చునని తెలిపారు. ఈ ఆధార్ కేంద్రం 16న చిలకల మర్రి సచివాలయం 17 న సోమశిల సచివాలయం ,18 న ఉప్పలపాడు గ్రామ సచివాలయం లో ఎస్టీలకు సంబంధించి ప్రత్యేక ఆధార్ కేంద్రాలు నిర్వహించబడతాయని తెలిపారు. గ్రామాల ఎస్‌టిలు సామాజిక వర్గానికి చెందినవారు ఈ సదావకాశాన్ని వినియోగించు కోవాలన్నారు.